తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
గురువారం 28 మార్చి 2024 | పేజీలు : 08



# కేంద్రంలో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- వరంగల్ ఓసిటిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభం
- ప్రజలకు అందుబాటులో ఉండేలా క్యాంపు కార్యాలయం ద్వారా సేవలు
- హాజరైన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు 2లో..

**వరంగల్ బ్యూరో, మార్చి 27 (జనం సాక్షి)**
వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండేలా వరంగల్ ఓసిటీలోని క్యాంపు కార్యాలయం ద్వారా సేవలు అందుతాయని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని సురేఖ కోరారు. వరంగల్ తూర్పు నియోజక వర్గం 250 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించుకున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాల లో ఐదు పథకాలు అమలు అవుతున్నట్లు మంత్రి సురేఖ వివరించారు. కాళేశ్వరం పై పూర్తిస్థాయి విచారణ జరపాలని ఇందులో అవినీతికి పాల్పడ్డ మాజీ ముఖ్యమంత్రి కూడా జైలుకు వెళ్లడం ఖాయమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కొత్తవారు పాతవారి ని ఇద్దరినీ తాము కాపాడుకుంటామని కొండా సురేఖ పేర్కొన్నారు. లిక్కర్ స్కాం లో పాల్పడి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ పరువు తీసింది అని సురేఖ అన్నారు.



# పన్నుల వసూళ్లపై శ్రద్ధ చూపాలి




- ముున్సిపాలిటీకి ఆదాయం వచ్చేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనం సాక్షి):**
పన్నుల వసూళ్లపై శ్రద్ధ చూపి, మున్సిపాలిటీకి ఆదాయం సమకూరే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మంచినీటి సరఫరా, ఇంటి పన్నుల వసూళ్ళ, ఇంటింటి నుంచి వ్యర్థాల సేకరణ తదితర అంశాలపై మున్సిపల్ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి సరఫరాపై ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణకు తక్షణమే మున్సిపల్ కార్యాలయంలో ఫోన్ నంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. మున్సిపాలిటీ లోని మంచి నీటి వాల్స్ రిపోర్టు, బోర్ వెల్స్ మ్యాపింగ్, ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా అంశాలపై నివేదిక అందజేయాలని అన్నారు. ఎక్కడైనా మంచినీటి సమస్య వస్తే ప్రత్యామ్నాయంగా ప్రైవేట్ బోర్వెల్స్ ద్వారా నీటి సరఫరా చేయు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి రోజు వార్డుల్లో పర్యటిస్తూ ఐదు మంది ద్వారా మంచినీటి సరఫరాపై ఫీడ్ బ్యాక్ అందజేయాలని ఆయన సూచించారు. డ్రైన్లలో పేరుకుపోయిన వ్యర్థాలు తొలగించి పరిశుభ్రం చేయాలని, వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల మురుగునీటి నిల్వ ఉంటుందని, తద్వారా దోమలు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. మిగతా2లో

## సజావుగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి**



**ములుగు ప్రతినిధి, మార్చి 27(జనం సాక్షి).**
జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి కోరారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారి చిత్రమిశ్రా, జిల్లా ఎస్పీ శబరిష్ తో కలిసి పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. 2లో..



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

**చెన్నారావుపేట మార్చి 27 (జనం సాక్షి)**
మండలం లోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తేజావత్ బీమా-బుజ్జి దంపతుల కుమార్తె అనూష-బిక్షపతి ల వివాహ వేడుకకు నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి హజరై నూతన దంపతులకు ఆశీర్వాదం అందించారు. 2లో

## నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా
# మొక్కలను సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 27, (జనంసాక్షి) :**
ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలో మొక్కలు నాటేందుకు నిర్ణయించిన నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా నర్సరీలలో మొక్కలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్సింగ్ లతో కలిసి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, అటవీ బీట్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లతో లక్ష్యాలు, నర్సరీల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొక్కలు నాటేందుకు నిర్ణయించిన లక్ష్యాలకు 2లో..

## కేంద్రంలో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి..

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ కెసిఆర్ కేటీఆర్ తమను విమర్శించారని ఇప్పుడు మాజీ మంత్రి దయాకర్ రావు తమ ఫోన్ లు కూడా ట్యాంపరింగ్ చేసినట్లు చెప్పారు. ఈ విషయంలో పూర్తిస్థాయి విచారణ జరిపి దయాకర్ రావు పై తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సుస్మిత పటేల్ తమ రాజకీయ వారసురాలని కొండా మురళీధర్ రావు పేర్కొన్నారు. కొండా దంపతులతో మొదటి నుండి వెన్నంటే ఉన్న కార్యకర్తలకు కడుపులో పెట్టి చూసుకుంటాం అన్నారు.కాంగ్రెస్ నాయకులు కొత్త పాత అనేది లేకుండా సామరస్యంగా మెదలాలి.కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా బయటపడకుండా కొండా దంపతులతో చర్చించాలి అన్నారు. 2025 వ సంవత్సరం లో 30 ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ అవ్వబోతున్నాయి అన్నారు.కొండ మురళి వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కచ్చితంగా బరిలో ఉండబోతున్నారు అని మురళీధర్ రావు వివరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, వివిధ డివిజన్ల అధ్యక్షులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేయాలి

మొదటి పేజీ తరువాయి..

అనుగుణంగా నర్సరీలలో సీడ్ జర్మినేషన్ అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నూతన సీడ్ జర్మినేషన్ చేపట్టాలని తెలిపారు. మొక్కల సంరక్షణకు షేడ్ నెట్స్ ద్వారా నీడ, నీటి సౌకర్యాలు కల్పించాలని, వేసవికాలం అయినందున సకాలంలో నీటిని అందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అటవీ బీట్ అధికారులు తమ పరిధిలోని గ్రామపంచాయతీలలో గల నర్సరీలను సందర్శించి మొక్కల ఎదుగుదల, ఇతరత్రా అంశాలను పంచాయతీ కార్యదర్శి వద్ద గల రిజిస్టర్ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వ శాఖలు, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల వారిగా కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి స్థాయిలో సిద్ధం చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, అటవీ బీట్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

మొదటి పేజీ తరువాయి..

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ శాతం పెంచే విధంగా ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు ఓటర్ అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల కోడ్ ఉల్లం ఘనలపై నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని, సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు నమోదు చేయవచ్చని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి భయభ్రాంతులు లేకుండా ధైర్యంగా ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, ఏటూరు నాగారం అదనపు ఎస్పీ గీతే మహేష్ బాబా సాహెబ్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లపై శ్రద్ధ చూపాలి

మొదటి పేజీ తరువాయి..

డ్రైనేజీల ఆక్రమణను అరికట్టాలని, డ్రైనేజీలపై నిర్మాణాలను తొలగించేందుకు సంబంధిత యజమాలకు నోటీసు జారీ చేయాలని పేర్కొన్నారు. అయినప్పటికీ తొలగించకపోతే మున్సిపాలిటీ ద్వారా తొలగించి అందుకు అయిన వ్యయాన్ని వసూలు చేయాలని అన్నారు. మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని, అందుకు వార్డుల వారిగా చేపట్టిన నూతన నిర్మాణాలు, వెంచర్లపై నివేదికను అందచేయాలని తెలిపారు. అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఇంటింటి నుండి వ్యర్థాలు సేకరణ జరగాలని పేర్కొన్నారు. నిర్మాణం పూర్తయిన డిఆర్సిసి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. మున్సిపాలిటీలో వినియోగిస్తున్న స్వచ్ఛ వాహనాలకు ఆయిల్ వినియోగం, తిరిగిన కిలోమీటర్లపై నివేదిక అందజేయాలని పేర్కొన్నారు. క్రమం తప్పక ప్రతి ఇంటి నుంచి వ్యర్థాల సేకరణ జరగాలని తెలిపారు. మున్సిపాలిటీలో చేపట్టిన పనులు మంజూరు చేసిన గ్రాంటు నిధులు, పెండింగ్ పనులు, పెండింగ్ నిధులు, చెల్లించిన నిధులపై నివేదిక అందజేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపాలిటీలో 71 శాతం మాత్రమే ఇంటి పన్నులు వసూలు చేశారని మిగిలిన 29 శాతం పన్నులు వసూళ్లకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పన్నులు చెల్లించని డిఫాల్ట్ లకు నోటీసులు జారీ చేయాలని చెప్పారు. గతంలో ఉన్న పెండింగ్ పన్నులతో సహా వసూళ్లు చేయాలని అన్నారు. పన్నులు వసూళ్లు తక్కువ చేసిన సిబ్బందికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పన్నులు వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏప్రిల్ ఒకటిలోగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

- యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి
- ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరుగకుండా కొనుగోళ్ళు జరపాలి
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** ఏప్రిల్ 1లోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, వ్యవసాయ, సహకార, డిఆర్డీఏ, తూనికలు కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో 2023-24 యాసంగి ధాన్యం కొనుగోళ్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా 189 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, సుమారు లక్ష 20 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికపుడు కేంద్రాల నుండి మిల్లులకు తరలించాలని తెలిపారు. నిబంధనల ప్రకారంగా ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఏప్రిల్ 1 వరకు ప్రతి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు దాన్యం కొనుగోలు ప్రక్రియ నడుస్తుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని, ఉల్లంఘన జరిగితే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రజా ప్రతినిధులకు చెందిన ఫ్లెక్సీలు, ఫోటోలు లాంటివి లేకుండా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, హమాలీలు వడ దెబ్బకు గురి కాకుండా టెంట్లు, షేడ్ నెట్ లు, చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి నీడ ఉండేవిధంగా చూసుకోవాలని త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్యాడి క్లీనింగ్ మిషన్లను, తేమ శాతాన్ని కొలిచే మాయిశ్చర్ మిషన్లను, టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. లీగల్ మెట్రాలజీ అధికారుల ద్వారా ధ్రువీకరణ పొందిన కాంటాలు, ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్ లను ఉపయోగించాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రెండు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ఒక దానిలో నాణ్యత ప్రమాణాల గురించి , మరొక ఫ్లెక్సీలో అధికారుల ఫోన్ నెంబర్లు, అలాగే రైతులు పాటించవలసిన నిబంధనలు, పాటించకూడని నిబంధనలను సంబంధిత ట్రాన్స్పోర్ట్ నంబర్ ను తెలిపే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డీఓ నరేష్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రాఘవేందర్, పౌర సరఫరాల అధికారి నర్సింగ్ రావు, డిసిఓ శైలజ, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, తూనికలు కొలతల అధికారి శ్రీలత, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, రవాణా అధికారి సంధాని, కొనుగోలు కేంద్రాల ఇన్ ఇన్చార్జ్ లు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

మొదటి పేజీ తరువాయి..

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, చెన్నారావు పేట,నర్సంపేట మండలాల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,లక్ష్మణ్ నాయక్,జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దీన్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, కుందే కుమారస్వామి,మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్,బోనగిరి స్వామి,ముత్యం బద్రయ్య, భూక్య సురేష్,కట్ట స్వామి,గ్రామ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు చిలుక రామక్క,మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కయాజ్, తేజవత్ శివ, భూక్య రాజు, తేజావత్ రాజు, బాలు, సురేష్, పోటీయా వీరు, బాణోత్ బాలు,శ్రీకాంత్, స్వామి నాయక్, మూడు రాజు, భద్రు, బీమా,రాజు పాల్గొన్నారు.



### ముగిసిన కొడవటంచ నరసింహుని బ్రహ్మోత్సవాలు

**రేగొండ,మార్చి27(జనం సాక్షి)**

గత వారం రోజులుగా అంగరంగ వైభవంగా జరిగిన రేగొండ మండలంలోని కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం రాత్రి నాగ బలితో ముగిశాయి. లక్షలాది భక్తుల కొంగు బంగారమైన స్వామి వారి జాతరను చుట్టూ ప్రక్కల ప్రాంత ప్రజలు కొంగుబంగారంగా నమ్ముతారు.

### దర్శించుకున్న ప్రముఖులు:

జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,తెలంగాణ తొలి సభాపతి ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి బుధవారం స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ ములకనూరి బిక్షపతి, కార్యని ర్వాహణ అధికారి బి.శ్రీనివాస్, ప్రదానార్చకులు బుచ్చమాచర్యులు ముఖ్య అతిథులకు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు.

## 8 మంది నిందితుల రిమాండ్

**ఖానాపూర్ మార్చి 27 (జనం సాక్షి)**

పశువులను తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకొని డ్రైవర్‌పై దాడి చేసి చంపుతామని బెదిరించిన కేసులో 8 మందిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై జి.లింబాద్రి తెలిపారు. వివరాల్లోకి వెళితే ఈనెల 24వ తేదీ రోజున కల్లూరు గోశాల నుండి అన్నారం గోశా లకు పశువులను తరలిస్తున్న ఐచర్ వ్యాన్ ను మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామానికి చెందిన కొందరు వాహనాన్ని అడ్డుకున్నా రని, అడ్డుకోవడంతోపాటు డ్రైవర్‌పై దాడి చేసి చంపుతామని బెదిరించడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు ఎస్సై తెలిపారు. బుధవారం నిందితులను అదుపులోకి తీసుకొని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా వారికి రిమాండ్ విధించారు అన్నారు. మరి కొంతమంది పరారీలో ఉన్నారని వారి ని కూడా అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలిస్తామన్నారు. అలాగే చట్టాన్ని అధిగమించి ఎంతటి వారు ప్రవర్తించినా శాఖా పరమైన చర్యలు తప్పని ఎస్ఐ జి.లింబాద్రి హెచ్చరించారు.



బైంసా మార్చ్ 27 జనం సాక్షి నిర్మల్ జిల్లా, తానూర్ మండలం బెల్తారోడా చెక్ పోస్ట్ వద్ద వెహికిల్ చెకింగ్ చేస్తుండగా రావన్ గావ్ నుండి బైంసా కు వెళ్తుండగా సాయినాథ్ అనే వ్యక్తి దగ్గర సరైన పత్రాలు లేనందున 140000 రూపాయలు తానూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# లక్ష రూపాయల నగదు పట్టివేత



**సిర్పూర్ టి మార్చ్ 28(జనం సాక్షి)**ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పోలీసులు వాహనాల తనిఖీలు ప్రారంభించారు. బుధ వారం మండల కేంద్రంలోని వెంకట్రావుపేట్ ఎక్స్‌రోడ్ వద్ద ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. అన్ని వాహనా లను క్షుణ్ణంగా పరిశీలించారు. మహబూబాబాద్ డిస్టిక్ చెందిన వ్యక్తి రాందాస్, మహారాష్ట్రలోని మూల్ వెళ్తుండగా సరైన పత్రాలు లేనందున అతని వద్ద నుండి లక్ష రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. ఎన్నికల నియమావళి నిబంధనల మేరకు ప్రతివ్యక్తి రూ.50వేలకు మించి నగదు ఉంటే సీజ్ చేస్తామని ఎస్సై తెలిపారు.

## పేదింటి ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందించిన కోనేటి



**బచ్చన్నపేట మార్చి 27( జనం సాక్షి)** మండ లంలోని వి ఎస్ ఆర్ నగర్ గ్రామంలో నిరుపేద కుటుంబ మై నటువంటి క్రీ.శ్రే జిట్ట కొమురయ్య కలవ్వ దంపతుల రెండవ కుమార్తె జిట్ట శ్రీవాణి వివాహానికి వి ఎస్ ఆర్ నగర్ మాజీ సర్పంచ్ కోనేటి స్వామి వాణిశ్రీ దంపతులు పుస్తెమెట్టలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కోనేటి స్వామికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళ్యాణ అనసూర్య చవాన్ నరేష్ యాదగిరి సోమిరెడ్డి అన్వర్ యువజన సంఘం అధ్యక్షులు కళ్యాణం ధనుంజయ్ కుమార్ కోనేటి నరేష్ యోగి శ్రీకాంత్ సాయి మహేష్ అభిలాష్ తదితరులు ఉన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్టీఐ నాయకుల పరామర్శ



**మల్హర్, మార్చి 27( జనం సాక్షి)**మండలంలోని కొండంపేట గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు ఏనుగు నాగరాని లక్ష్మి నారాయణ తండ్రి ఏనుగు కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని యునైటెడ్ ఫోరమ్ ఆర్టీఐ కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్,మండల ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య బుధవారం పరామర్శించి,ఓదార్చారు.మృతుకి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన దళిత సంఘాల నాయకులు



**నల్లబెల్లి మార్చ్ 27 (జనం సాక్షి):** నల్లబెల్లి మండల నూతన ఎస్సైగా ఇటీవల కాలంలో బాధ్యతలు చేపట్టిన రామారావు ను ఎమ్మార్పీఎస్, ఏబీఎస్ఎఫ్ దళిత సంఘాల నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరికి కోర్నెల్, బొట్ల నరేష్, బోట్ల ఎల్ల స్వామి, బోట్ల మొగిలి, బొమ్మ కంటి అనిల్ పాల్గొన్నారు.

# టెట్ అర్హత పరీక్ష ఫీజును తగ్గించాల్సిందే



**నెరడిగొండ మార్చి27(జనంసాక్షి)**అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అతి తక్కువ ఫీజులతో పోటీ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పిందని ఇప్పుడు అందుకు విరుద్ధంగా టెట్ ఫీజు పెంచారని ,నిరుద్యోగులే కేంద్రంగా ఎన్నికలకు వెళ్లి విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అధికారం సాధించాక వారిని పూర్తిగా పక్కకు తోసేసినట్టే కనిపిస్తోందని బీజేపి మండల ప్రధాన కార్యదర్శి సాబ్లే సంతోష్ సింగ్ విమర్శించారు.బుధవారం బీజేపీ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగాలు భర్తీ చేస్తామని జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేసింది. అంతేకాదు. నిరుద్యోగులు ఎవరు కూడా డబ్బులు చెల్లించాల్సిన పనిలేదని.ఒక్కరూపాయి ఫీజు లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని స్వయంగా మేనిఫెస్టోలో,జాబ్ క్యాలెండర్ లో వెల్లడించింది.టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ లో కొందరు ఒక పేపర్ మరికొందరు రెండుపేపర్లు రాసేవారు ఉంటారు.సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్లు ఇలా విభాగాన్ని బట్టి పేపర్లు ఉంటాయి.గత ప్రభుత్వ హయాంలో ఒక పేపర్ కి రూ.2వందలు,రెండు పేపర్లు రాసేవాళ్లకు రూ.3వందలు ఫీజు ఉండేది.ఈ ఏడాది సుమారు 3 లక్షల మంది బీఈడీ,డీఈడీ ఉత్తీర్ణులు టెట్ రాసేందుకు సిద్ధమవుతున్నారని ,ఫీజులను ఈ స్థాయిలో పెంచడం నిరుద్యోగులకు అన్యాయం చేసిట్టేనని,ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఎలాంటి ఫీజు ఉండబోదని హామీ ఇచ్చింది.కానీ రేవంత్ రెడ్డి సర్కారు వారి ఆశలపై నీళ్లు చల్లిందని,ఫీజును అమాంతంగా ఒక పేపర్ రాసేవాళ్లు రూ.ఒక వెయ్యి, రెండు పేపర్లు రాసేవాళ్లు రూ.2 వెయ్యిలు చెల్లించాల్సిందేనని తేల్చి చెప్పింది .దీంతో నిరుద్యోగుల గుండెలు పగిలినంత పనయ్యింది. నిరుద్యోగులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని ఇప్పుడు తమ దగ్గర వేలకు వేలు వసూలు చేయడానికి సిద్ధపడటాన్ని నిరుద్యోగులు జీర్ణించు కోలేకపోతున్నారు. డీఎస్సీ వేస్తే దానికి అప్లై చేసుకోవడానికి నాలుగైదు వేల రూపాయలు ఫీజు పెడతారేమోనని ఉద్యోగార్థులు మాట్లాడుకుంటున్నారు. వెంటనే ఫీజులు తగ్గించకుంటే రేవంత్ రెడ్డి సర్కారుపై పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ వ్యక్తిని కాపాడిన ట్రాఫిక్ హెూంగార్డు

### అభినందించిన ట్రాఫిక్ ఏసిపి, ఇన్స్పెక్టర్

**వరంగల్ ఈస్ట్, మార్చి 27 (జనం సాక్షి)** రైలు కిందపడి ఆత్మహత్యాయ త్నానికి పాల్పడ్డ వ్యక్తిని వరంగల్ ట్రాఫిక్ హెూంగార్డు కాపాడిన సంఘటన బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మధ్యాహ్నం అందాజ మూడు గంటల ప్రాంతంలో ఒక వ్యక్తి ట్రైన్ కింద పడి చనిపోవడానికి వెళుతున్న క్రమంలో అక్కడే ఉన్న వ్యక్తులు ఎవరో చనిపోతున్నారని కేకలు వేయగా అక్కడే అండర్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న వై. రవి హెూంగార్డ్ , మట్టవాడ, ట్రాఫిక్ హుటాహుటిన చనిపోవడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తి దగ్గరికి వెళ్లి తన ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని అక్కడినుండి హుటాహుటిన ప్రక్కకు తీసుకొని వచ్చి అతని



ప్రాణాల్ని కాపాడినాడు. సదరు వ్యక్తి యొక్క వివరాలు తెలుసుకోగా హితోవ సోను నాన్న పేరు పప్పు 24 సంవత్సరాలు వయసు ఉత్తరా ఖండ్ నివాసి, ఇక్కడ పెయింటర్ వర్క్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు, జీవితం మీద విరక్తి చెంది చనిపోవాలనుకున్నానని తెలిపి నాడు. వ్యక్తి యొక్క ప్రాణాలను కాపాడిన రవిని ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ , ఇన్స్పె క్టర్ శ్రీధర్ అభినందించినారు. అంతే కాకుండా తన ప్రాణాలను కూడా లెక్కచే యకుండా మరొకరి ప్రాణాన్ని రక్షించడంలో హెూంగార్డు రవి చేసిన సాహసాన్ని పలువురు అభినందించారు. శభాష్ పోలీస్ అంటూ పొగిడారు.

# ఓటు హక్కు ప్రాధాన్యత గురించి అవగాహన ర్యాలీ




**స్టేషన్ ఘన్పూర్, మార్చి 27 , (జనం సాక్షి ) :**భారత ఎన్నికల కమిషన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జనగామ ఆదేశాల మేరకు ఉదయం 6 గంటల కు రెవిన్యూ డివిజనల్ అధికారి డిఎస్ వెంకన్న, ఏసిపి భీమ్ శర్మ,తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఘనపూర్ నియో జకవర్గం నందలి పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, పంచా యతీ రాజ్ శాఖ,బాలికా శిశు సంక్షేమ శాఖ ,వివిధ విద్య సంస్థల విద్యార్థులు, యాజమాన్యం, ఓటర్లు , యూత్ పిల్లలు, ఎన్ సి సి విద్యార్థులు ఇలా సుమారు 300 మందితో 5 కిలోమీ టర్ల పరుగు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నేను కచ్చితంగా ఓటు వేస్తా అనేనినాదంతో ఓటు హక్కు ప్రాధాన్యత గురించి అవగాహన ర్యాలీ కార్యక్రమంని ర్వహించి నారు. ఎన్నిక లో ఓటు శాతము ను పెంచడం అనేదే ఈకార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని అంగ వైకల్యం గల వారు, 85 సంవత్సరములు పైబడి న వృద్దులకు ఫారం 12-డి ద్వారా ఇంటి వద్ద నుండి ఓటు వేసుకునే అవకాశాన్ని కల్పిస్తామని అర్ డి ఒ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి డీఎస్ వెంకన్న తెలియ చేసినారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఘన్పూర్ వెంకన్న, ఎ సి పి ఘనపూర్ భీమ్ శర్మ, ,తహసీల్దార్ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తాహసిల్దార్ విజయ్ కుమార్, సిఐ ఘన్పూర్ ముస్కు రాజు,ఎస్సై నాగరాజు వారి సిబ్బంది, ఘన్పూర్ నియో జకవర్గం నందలి అన్ని మండలాల తాసిహల్దారులు వారి సిబ్బంది,ఐసీడీఎస్ సి డి పి ఒ ఫ్లోరెన్సీ, ఆర్ ఐ లు రవీందర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ విప్లవ సాయుధ పోరాట వీరుడు కుంజ రామన్న

## ఘనంగా కుంజ రామన్న 19వ వర్ధంతి వేడుకలు



**కొత్తగూడ మార్చి 27 జనంసాక్షి:**మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజక వర్గం కొత్తగూడ మండలం మోకాళ్ల పల్లి గ్రామములో జరిగిన కామ్రేడ్ ఆదివాసి లిబరేషన్ టైగర్ వ్యవస్థాపకులు కుంజ రామన్న 19వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యుల తో ఆయన స్మారక స్థూపం వద్ద నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క...ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కుంజ రామన్న మరణం ఆదివాసి సమాజానికి తీరని లోటని జల్ జంగిల్ జమీన్ అనే నినాదాన్ని బుజాన వేసుకొని ఇతర ప్రాంతాల వారితో సమానంగా ఆదివాసి సమాజం అభివృద్ధి చెందాలంటే స్వయం పాలన అవసరం అని భావించి ఉద్యమాలు తప్పనిసరి అని త్రికరణశుద్ధి తో 35 యేళ్ళ పాటు ఉద్యమ జీవితం లో ప్రజాస్వామ్య,సామాజిక మార్పు కోసం అనేక సంఘాలను బలోపేతం చేస్తూ వెనుకబడిన కులలాను చైతన్య వంతులను చేస్తూ అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తూ అడవి తల్లి ఒడిలో కన్నుమూయడం జరిగిందని ఆదివాసి హక్కుల కోసం ఆదివాసీల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేయడం జరిగిందని ఆయన మరణం ఆదివాసి సమాజానికి తీరని లోటని అన్నారు.అనంతరం కుంజ సూర్య మాట్లాడుతూ తన తండ్రి పేద ప్రజల కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమ బాట పట్టి పేద ప్రజలకు పోడు భూములు ఇచ్చి వారికి అండగా ఉన్నాడని అలాగే పేద ప్రజల కోసం నిరంతరం ప్రజలకు ఎప్పటికీ అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆదివాసి ఉద్యమ నాయకులు ప్రజా సంఘాల నాయకులు కవులు కళాకారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాధిత కుటుంభానికి ఆర్థిక సహాయం

## 30 వేల ఆర్థిక సహాయం అందించిన తోటి ఉపాధ్యాయులు



**కొత్తగూడ మార్చి 27 జనంసాక్షి:**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యా యురాలుగా పనిచేస్తున్న సిద్దబోయిన సువర్ణ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల మరణించడం జరిగింది.సువర్ణ మరణానంతరం కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవడంతో ఇట్టి విషయాన్ని గమనించి టి ఎస్ సి పి ఎస్ ఈ యు కొత్తగూడ,గంగారం మండల శాఖల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అండదండగా నిలవాలని మండల వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయలు, ఉద్యోగులు స్పందించి తోటి ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు.ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల కొత్తగూడ నందు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసం రాజమ్మ చేతుల మీదుగా కొత్తగూడ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వాసం ప్రభాకర్, సువర్ణపాక కృష్ణ, గంగారం మండల ప్రధాన కార్యదర్శి ముడిగ సుధాకర్ కోశాధికారి విజేందర్ లు సిద్ధబోయిన సువర్ణ గారి కుటుంబ సభ్యులకు 30 వెయ్యిల రూపాయలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సోనబోయిన రవిచంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తు ఉన్న ఉపాధ్యాయుని మరణం వారి కుటుంబానికే కాక ఉద్యోగ, విద్యార్థి లోకానికి తీరని లోటని, ఆపదలో ఉన్న తోటి ఉద్యోగ కుటుంబాన్ని ఆదుకోవడం మనందరి బాధ్యత అని ఈ దిశగా కృషిచేసిన రెండు మండల శాఖలను వారు అభినందించడం జరిగింది.గతంలో రాష్ట్ర శాఖ సూచన మేరకు హరికోట్ల రవి జిల్లా రిజిస్టర్ వరంగల్ లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసి మనందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు త్వరితగతిన సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.అనంతరం టీ ఎస్ సీ పీ ఎస్ ఈ యూ 2024 వాల్ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నీలం రమేష్ నర్సంపేట మండల శాఖ అధ్యక్షులు పాత శ్యాం ప్రసాద్ మండల కార్యవర్గ సభ్యులు సుభాష్, రాజేంద్ర ఈరులాల్,వసంత,రమాదేవి,విజయ,లలిత,రాఘవులు,చంద్రయ్య,ప్రేమ్ సాగర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పంట పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

## కాంగ్రెస్ ప్రభుత్వంతో రైతులకు కష్టాలు తప్ప అంటూ ఆరోపణ

## భాధిత రైతులకు న్యాయం చేయాలంటూ డిమాండ్



**రేగొండ,మార్చి 27(జనం సాక్షి)** మండలంలోని రంగ య్య పల్లి గ్రామంలో నీరులేక ఎండి పోయిన వరి పొలాలను బుధవారం భూపాలపల్లి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి పరిశీలించారు.గత ఏడాది ఇదే మాసంలో సమృద్ధిగా నీరు ఉండగా నేడు రైతులకు ధీన స్థితిని కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధ పాలన వల్లేనని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.ఎస్ ఆర్ ఎస్ పి డిబిఎం 38 కాలువ ద్వారా నేరుగా 24చెరువులు నిండాల్సిఉండగా అవి నిండాక మత్తడి పోస్తే 34చెరువులు నిండుతా యని, కలువ నీళ్ల ద్వారా ఉమ్మడి రేగొండ లో 19300ఎకరాలు సాగు ఆధారపడి ఉండగా ఇప్పుడు 19300 ఎకరాలు సాగు నీళ్లు లేక ప్రశ్నార్థకంగా మారిందని పంట పొలాలు బీటలు బరాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం రిపేర్ చేసి రైతులకు నీరందించకుండా రాజకీయం చేసి లబ్ధి పొందడానికి ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తున్నాడన్నారు.100 రోజుల్లో అన్ని చేస్తాం అని చెప్పి గద్దనెక్కిన సర్కారు నేడు కాళేశ్వరం గేట్లు తెరవడం చేతకాక, పార్టీ ఫిరాయింపుల గేట్లు తెరిచిందన్నారు.రైతులకు ఇస్తామన్న రైతు బంధు రాలేదు, బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కొనసాగుతున్న రైతు బంధు సహాయం ఇంకా రమేష్,అశోక్,దగ్గురావు,స్థానికరైతులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క



**కొత్తగూడ మార్చి 27 జనం సాక్షి :**రోటరీ క్లబ్ నర్సంపేట ఆధ్వర్యములో స్వర్గీయ కొదుమురు శైలజ జ్ఞాపకార్థం మహ బూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం మోకాళ్ల పల్లి గ్రామములో నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అనంతరం మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ రెడ్డి ,డాక్టర్ శరత్ బాబు ,కోటేశ్వర రావు రోటరీ క్లబ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించండి

## డీఎస్పీ సంపత్ రావు



**చిట్యాల/మొగుళ్ళ పల్లి(జన ంసాక్షి)**రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు ప్రజలు, రాజకీయ నాయకులను కోరా రు. ఈ మేరకు బుధవారం రాబోయే ఎన్నికల దృష్ట్యా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని పెద్ద వాగు బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాల తనిఖీలు నిర్వహించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, ఒక వర్గాన్ని, వ్యక్తులను లేదా పార్టీలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించిన తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ అశోక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలి

## ఏపీఎం నాగేశ్వరరావు



**బచ్చన్నపేట( జనం సాక్షి)**మహిళా సంఘాలలో తక్కువ వాడితో డబ్బులు తీసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని బచ్చన్నపేట ఏపీఎం నాగేశ్వరరావు అన్నారు. బుధవారం బచ్చన్నపేట స్త్రీశక్తి భవన్ కార్యాలయము లో ఈసీ సమావేశము ఏటీఎం నాగేశ్వర్ రావు అద్వర్యములో ఎంఎస్ అధ్యక్షురాలు చైతన్య అధ్యక్షతన సమావేశము జరిగినది ఈ సమావేశములో ఏపీఎం మాట్లాడుతూ అన్ని గ్రామైక్య సంఘాల అధ్యక్షులతో రివ్యూ మరియు ఏజండా ల గురించి వివరంగా చెప్పారు. మొదలు సంఘాలు బాగా పని చేసి ఉండలి అప్పుడే గ్రమైక్య సంఘాలు మంచిగా ఉంటాయి అని అన్నారు.అన్ని రకాల ఏ పి ఏ లను చెల్లించలి అని చెప్పారు బ్యాంక్ లింకేజీ 100% అచ్చువ్ మెంట్ అయిన గ్రమైక్య సంగలను పొగుడుచు మిగత గ్రామ సంఘాలు కూడా 100% గ్రౌండింగ్ చేయాలని అన్నారు.స్త్రినిది ఎన్ పి ఏ లేకుండా చేయాలని వివరించారు.ఈ సమావేశమునకు సెర్ప్ సిబ్బంది సి సి లు సందుల నర్సింహులు విజయలక్ష్మి సత్యనారాయణ తిరుమల మరియు మండల సమైక్య పాలక వర్గము కార్యదర్శి విజయశాంతి కోశాధికారి లత సహాయకార్యదర్శి లలిత ఉపాధ్యక్షురాలు శమిన్ అన్ని గ్రమైక్య సంఘాల అధ్యక్షులు గారాలు సభ్యులు మండల సమైక్య అకౌంటెంట్ బంటు రవి కంప్యూటర్ ఆపరేటర్ కర్రె నవీన్ హాజరు అయినారు

# లీగల్ మెట్రాలజీ అధికారుల దాడులు



**సిర్పూర్ మార్చి 28 (జనం సాక్షి)**సిర్పూర్ టి మండల కేంద్రంలోని పలు కిరాణా షాపులలో లీగల్ మెట్రాలజీ అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. జిల్లా అధికారి ఎంఏ జలీల్, ఆధ్వర్యంలో బుధవారం బస్టాండ్ ఏరియాలోని కిరాణా షాపుల పై దాడులు చేశారు. తూకాలు తక్కువగా ఉండటమే 25 కిలోల బియ్యపు సంచుల్లో ఒక కిలో 100 గ్రాములు తక్కువ రావడం జరిగిందని అధికారులు గుర్తించి రెండు షాపులపై కేసు నమోదు చేసి 15 రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు.తూకాలు తక్కువగా వేసి ప్రజలను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వ్యాపారులను హెచ్చరించారు.

# బ్యాక్ లాగ్ సీట్లకోసం దరఖాస్తుల ఆహ్వానం



**బెల్లంపల్లి, మార్చి 27, (జనంసాక్షి) :**తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2024 – 2025 సంవత్సరానికి గాను 6,7,8,9 తరగతుల్లో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ సీట్ల కొరకు ఆన్లైన్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లుగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కాసిపేట పాఠశాల ప్రిన్సిపాల్ ఊటూరి సంతోష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 30 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటల నుండి ఒంటిగంట వరకు ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు దగ్గరలోని గురుకుల పాఠశాలలో సంప్రదించాలన్నారు.

# టెట్ పరీక్ష ఫీజులు తగ్గించాలి

## డిఎడ్ సంఘం నాయకుడు శ్రీనివాస్



**బెల్లంపల్లి, మార్చి 27, (జనంసాక్షి) :**టెట్ పరీక్ష ఫీజులు తగ్గించాలని డీఎడ్ సంఘం నాయకుడు రాంటెంకి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పోస్టులు పెంచండి అంటే ఫీజులు పెంచడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వం విద్యాశాఖ లెక్కల ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా 18000 ఉపాధ్యాయ పోస్టులు ఉన్నాయని వెల్లడించింది, కానీ ఎన్నికల ముందు గత ప్రభుత్వం నామ మాత్రంగా 5000 పై చిలుకు పోస్టులలో నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన కొన్ని రోజులకే అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఆగిందన్నారు. టెట్ పరీక్ష ఫీజు 1000 రూపాయలుగా ఫీజు నిర్ణయించడంపై నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో టెట్ పరీక్ష ఫీజు 200 నుంచి 400 వరకు తీసుకున్నారు, ఇప్పుడు ఏకంగా 1000 రూపాయలు పెంచడంపై నిరుద్యోగులకు భారంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని డిమాండ్ చేశారు.

# అప్పారి వెంకటస్వామి ఆశయాలను సాధిద్దాం

## టీఎస్యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుండారపు చక్రపాణి

**బెల్లంపల్లి, మార్చి 27, (జనంసాక్షి) :**యూటీఎఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామి 23వ వర్ధంతిని టీఎస్ యూటీఎఫ్ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి డివిజన్ లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుండారపు చక్రపాణి మాట్లాడుతూ అప్పారి 18 సంవత్సరాల సర్వీస్ ను త్యాగం చేసి జీవితాన్నంత ఉపాధ్యాయ ఉద్యమానికి అంకితం చేశారన్నారు. సమయపాలన లో ఆర్థిక క్రమశిక్షణలో, ఉపాధ్యాయుల సమస్యల పోరాటంలో వారు నేటి తరానికి ఆదర్శప్రాయులు అని అన్నారు. రీగ్రూప్ స్కేల్స్ సాధనలో, ఉపాధ్యాయులకు సెలవులు సాధించడంలో, ప్రతి ఫలితంలో అప్పారి కనిపిస్తారన్నారు. ఉపాధ్యాయుల ఉద్యమంను, సంఘంను బలోపేతం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరం పని చేద్దామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి దేవదాస్, వివిధ మండలాల బాధ్యులు చక్రవర్తి, రమేష్, సుధాకర్, చంద్రశేఖర్, రాజేష్, రామకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకం

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య



**వరంగల్ ప్రతినిధి:మార్చి 27(జనం సాక్షి)**పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకమని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిడబ్ల్యుఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖే డే, హన్మకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు రాధి.క గుప్తా, సంధ్యారాణి లతో కలిసి సార్వత్రిక ఎన్నికలకు నియమించిన ఆయా విభాగాల నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య ఎన్ని కల నిర్వహణలో భాగంగా ఎన్నికల సిబ్బంది నిర్వహణ, శిక్షణ, మెటీరియల్, రవాణా, స్వీప్, శాంతి భద్రతలు, ఈ వి ఎం ల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియామావళి, బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, ఈటీబీపీఎస్, వ్యయ పర్యవేక్షణ, ఓటర్ల జాబితా, మీడియా మేనేజ్మెంట్, ఎంసీఎంసీ, సోషల్ మీడియా యూనిట్లు, కాంప్లెయింట్, మానిటరింగ్ సెల్, 1950 కాల్ సెంటర్ల నిర్వహణ, తదితర విభాగాల నోడల్ అధికారులకు ఎన్నికల కోడ్ సమయంలో నిర్వహించాల్సిన విధులపై కూలంకషంగా వివరించారు. జిల్లా నోడల్ అధికారు లందరూ వారికి కేటాయించిన ఎన్నికల విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పార్లమెంటు ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కోరారు.ఎన్నికల సంఘం నిబంధనల మేరకు విధులను నిర్వహించాలని , ఆయా విభాగాల జిల్లా నోడల్ అధికారులు పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసంబ్లీ సెగ్మెంట్ల సిబ్బంది సమన్వయంతో నివేదికలు సేకరించి సమగ్ర నివేదికలను నిర్దేశిత కాలంలో తప్పని సరిగాపంపాలని, ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు. ఎన్నికల విధులు నిర్వర్తించేప్రతి ఉద్యోగి ఖచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకొనుటకు గాను ఫారం 12 సమర్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద కనీస మౌలిక వస తులు, అవసరమైన రాంపులను, వేసవి దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, నీడ, వంటి ఇతర సదుపాయాలను కల్పించేందుకు చర్య లు చేపట్టాలన్నారు. మొదటి రాండమైజేషన్ పూర్తయినందున పి.ఓ, ఏ.పి.ఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎన్నికల సామాగ్రికి సంబంధించి ఎప్పటి కప్పుడు రాష్ట్రస్థాయి నోడల్ అధికా రులతో సంప్రదింపులు చేస్తూ ఎన్నికల సామాగ్రిలో ఎలాంటి ఇబ్బం దులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.బ్యాలెట్ పేపర్ల ముద్ర ణ, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై సంబంధిత నోడల్ అధికా రులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించడం, సి- విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించి పరిష్కరించాలని సంబంధిత అధికా రికి ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ రవీందర్, డి ఆర్ ఓ లు శ్రీనివాస్, గణేష్, ఆర్డీఓ లు దత్తు, కృష్ణవేణి, జిల్లా ఎన్నికల నోడల్ అధికా రులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీకాంత్, ఎన్నికల పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# వీగిన అవిశ్వాస తీర్మానం పిఏసిఎస్ చైర్మన్ గా రామారావు

## సహకార చట్టాలపై డిసిసికు కనీస అవగాహన లేదు

## పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మదుకర్ మండిపాటు



**మల్హర్, మార్చి 27(జనంసాక్షి)**భూపాలపల్లి డిసిసికు సహకార చట్టాలపై కనీస అవగాహన లేదని పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మదుకర్ మండిపడ్డారు.బుధవారం తాడిచెర్ల పిఏసిఎస్ కార్యాల యంలో చైర్మన్ చెప్యాల రామారావు,బిఆర్ఎస్ డైరెక్టర్లు పొట్ల రాజమ్మ,మల్కా రాజేశ్వర్ రావు,మాచర్ల సురేష్, సుంకు రాములను జెడ్పి చైర్మన్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పుట్ట మాట్లాడారు పిఏసిఎస్ రామారావుపై కాంగ్రెస్ సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాసం నేపథ్యంలో సెలవులు పోను 18 రోజుల్లో సెక్షన్ 31 ప్రకారం ఈ నెల 26న ఫోరమ్ లేక అవిశ్వాసం విగిపోయినట్లుగా ప్రకటించకుండా డిసిసి కాంగ్రెస్ కండువా వేసుకున్నట్లుగా వ్యవహరించడం జరిగిందన్నారు.అధికారులు చట్టాలకు లోబడి పని చేయాలని కానీ భూపాలపల్లి డిసిసి ఇందుకు విరుద్ధంగా పని చేస్తున్నట్లుగా తెలుస్తోంది ఆరోపించారు.కాంగ్రెస్ సభ్యులు పెట్టిన అవిశ్వాసంపై రెండు రోజులు సమావేశానికి గైహాజరవడంతో బిఆర్ఎస్ అవిశ్వాసం నెగ్గినట్లుగా తెలిపారు. బిఆర్ఎస్ డైరెక్టర్లు ప్రలోభాలకు తలొగ్గకుండా నిజాయితీగా ఉండి రామారావుకు మద్దతు తెలిపినందుకువారికి బిఆర్ఎస్ పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులను తప్పా బిఆర్ఎస్ నాయకులను పార్టీలో చేర్చుకోమని చిలుక పలుకులు పలికిన సిఎంతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పథకాలు అమలు చేయకుండా బిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడమే పని పెట్టుకోవడం సరికాదన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు తలదించుకునేలా కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ కార్యకర్తలను ప్రలోభాలకు గురిచేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల ఎంపీటీసీ-1 రావుల కల్యనరాఘవ రెడ్డి,యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్,మంథని మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వరరావు, పాల్గొన్నారు.

# బిఎల్వి దరఖాస్తు గడువు పొడిగింపు

**బెల్లంపల్లి, మార్చి 27, (జనంసాక్షి) :**తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ, ట్రైబల్ సంక్షేమ గురుకులాల సంస్థ విద్యాలయాల్లో 2024 – 2025 విద్యా సంవత్సరానికి 6, 7, 8, 9 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లు ( బ్యాక్ లాగ్ వేకెన్సీ ) భర్తీ చేయుట కొరకు అర్హత గల విద్యార్థుల నుంచి ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల గడువు పొడిగించినట్లు రీజనల్ కో ఆర్డినేటర్ కొప్పుల స్వరూప రాణి ఒక ప్రకటనలో తెలిపారు. టీఎస్డబ్ల్యుఆర్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్సీ (సీఓఈ) అలుగునూరు ( కరీంనగర్ ), గౌలిదొడ్డి ( రంగారెడ్డి )లోని పాఠశాలల్లో 9వ తరగతి మాత్రమే రెగ్యులర్ అడ్మిషన్స్ కోరుతున్నామని, టీటీడబ్ల్యుఆర్ఎస్ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్సీ బాలికల పరిగి ( వికారాబాద్ ), ఖమ్మం బాలురులో 8వ తరగతి మాత్రమే రెగ్యులర్ అడ్మిషన్స్ కోరుతున్నామని పేర్కొన్నారు. ఖలీల వివరాలు %ఇఇఇ.ఎంతీవఅం.ఇఇ.అఅ% వెబ్ సైట్ సందర్శించి ఈనెల 30లోపు అప్లై చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 21న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 వరకు ఉంటుందన్నారు.

# కొత్తపెల్లి గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శిఖ సురేష్




**భీమదేవరపల్లిబీమార్చి27(జనం సాక్షి)** తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య రాష్ట్ర కమిటీ సభ్యుల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలతో పాటు మండల గ్రామ కమిటీలు వేస్తూ బుధవారం భీమదేవరపల్లి మండలంలోని కొత్తపెల్లి గ్రామంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం మండల కన్వీనర్లు బొల్లంపల్లి రాజు ఎల్తూరి ప్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో కమిటీలు వేయడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాలా ప్రకాష్ రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం వీరు మాట్లాడుతూ బహుజన వాదాన్ని అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే విధంగా అంబేద్కర్ సంఘాలు పనిచేయాలని సూచించారు. స్త్రీపురుషులకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించారు కార్మికులకు ఎనిమిది గంటల పని కల్పించే విధంగా చట్టాలు తెచ్చారు.మహాచెరువు పోరాటం చేసనారు అంతేకాకుండా అంబేద్కర్ ను ప్రపంచ దేశాలు కొనియాడుతున్న మన దేశంలో అంబేద్కర్ కు అడుగు అడుగున అవమానం జరుగుతున్నది.భారత దేశ ప్రజలను దృష్టిలో పెట్టుకొని భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు వ్రాసి మనకు అందివ్వడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కోకోన్వీనర్ కొమ్ముల రవీందర్,తాడూరు చిరంజీవి, అనంతరం కొత్తపల్లి గ్రామ నూతన అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు శిఖ సురేష్ ఉపాధ్యక్షులు శిఖ కరుణాకర్ ప్రధాన కార్యదర్శి శిఖ క్రాంతి ప్రచార కార్యదర్శి వేల్పుల రాజేష్ కార్యదర్శి పులి కర్ణాకర్ సంయుక్త కార్యదర్శి రేణిగుంట్ల శ్రీనాథ్ కోశాధికారి రుద్రారపు రజినీకాంత్ గౌరవ అధ్యక్షులు సిక అశోక్ గౌరవ సలహాదారులు శిఖ బాబు, పులి వెంకటరాజం, శిఖ స్వామి, పులి ప్రకాష్, కార్యవర్గ సభ్యులు శిఖ పవన్, వేల్పుల అనురాగ్, కోయద అజయ్, పులి నీరజ, వేల్పుల సుధీర్, ఆరేపల్లి దయాకర్, మండేద్దుల రాజు, శిఖ విజయ్, మేక వినయ్,కమిటీని ఎన్నుకున్నారు.

# ఈజిఎస్ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ



**పెద్దవంగర మర్చి 27(జనం సాక్షి )**మండలంలోని వడ్డేకొత్తపల్లి,పోచారం గ్రామాలలో ఎంపీడీవో వేణుమాధవ్ ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు విటమిన్ టాబ్లెట్స్ వడ్డేకొత్తపెల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ రాజ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ పని ప్రదేశంలో ఎండ తీవ్రత లేని సమయంలో ఉదయం సమయంలో పనిచేసుకోవాలని ఎండ తీవ్రత తాకక ముందే ఇంటికి వెళ్లాలని అదేవిధంగా పని ప్రదేశంలో నీటి సౌకర్యం, నీడ సౌకర్యం ఉండేటట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ యాకయ్య,కార్యదర్శులు మురళి, మణి కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్, మేట్లు కుమ్మరి రామ్మూర్తి, పాక అనిల్ కుమార్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు క్షేత్రంలో హుండీ లెక్కింపు



**మంగపేట మర్చీ27 (జనం సాక్షి)** మండలంలోని శ్రీ హేమాచలలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం హుండీలను బుధవారం పరకాల డివిజన్ పరిశీలకుడు అనిల్ కుమార్, ఈఓ సత్యనా రాయణల ఆధ్వర్యంలో లెక్కించారు. ఎనిమిది హుండీల ద్వారా గడిచిన 75 రోజులలో భక్తుల నుండి వచ్చిన కానుకలను లెక్కించగా 8,73,693 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఈఓ సత్యనారాయణ వెల్లడించారు.ఈశ్వర్ చంద్ శర్మ, రాఘవ చార్యులు ,పవన్ కుమార చార్యులు, శ్రీ వారి సేవా సమితి మణుగూరు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

## 5 కె రన్ ప్రారంభించిన ఏసిపి నరసయ్య



**పాలకుర్తి, మార్చి 27 (జనంసాక్షి)** ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రతి ఒక్కరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య అన్నారు, సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ ఎలక్టోరల్ ప్రాసెస్ (స్వీప్) అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో తహశీల్దార్ వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించిన 5కే రన్‌లో వర్ధన్నపేట ఏసీపీ అంబాటి నర్సయ్య ప్రారంభించగా, ఈ కార్యక్రమంలో పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి, ఎంపీడీవో రాములు, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్ఐలు ప్రసన్నకుమార్, ప్రవీణ్ కుమార్, చెన్నకేశవులు పాల్గొన్నారు, రాజీవ్ చౌరస్తా నుండి నిర్వహించిన 5కే రన్ లో యువకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఎసిపి నర్సయ్య మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో యువత, మహిళలు, ప్రతి ఒక్కరు ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.



# ఈవీఎంల పనితీరుపై సెక్టార్ అధికారులకు అవగాహన



**వరంగల్ బ్యూరో, మార్చి 27 (జనం సాక్షి)** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సెక్టార్ అధికారులకు ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఈవీఎంల) పనితీరుపై బుధవారం సాయంత్రం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు.లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సెక్టార్ అధికారులకు పోలింగ్ తేదీన ఈవీఎంల (కంట్రోల్ యూని ట్, బ్యాలెట్ యూనిట్, వివిప్యాట్) పనితీరు, ఏ విధంగా నిర్వహించాలనే వివిధ అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు.పోలింగ్ రోజున మాక్ పోల్ మొదలుకొని పోలింగ్ అనంతరం సెక్టార్ అధికారులు నిర్వర్తించే విధులను గురించి ట్రైనర్లు అవగాహన కల్పిం చారు.సెక్టార్ అధికారులకు మోడల్ ఈవీఎంలతో వాటి పనితీరు గురించి ప్రత్యక్ష అవగా హనను కల్పించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, మాస్టర్ ట్రైనర్లు భాస్కర్ రెడ్డి, రవి, పృథ్వీ, శివకోటి, శ్రీధర్, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యమైనచర్యలు తీసుకుంటాం

## డిఎస్పి తిరుపతిరావు

## జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ



**దోర్నకల్/కురవి, మార్చి 27 (జనం సాక్షి )**కేంద్ర బలగాలతో వాహనాల తనిఖీలు బుధవారం జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు సిఐ సర్వయ్యల పర్యవేక్షణలో కేంద్ర బలగాలు, కురవి ఎస్సై గోపి లు రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని కురవి 365 జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలులో ఉంటుందని డిఎస్పి తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమాలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమంగా నగదును రవాణా చేసిన ప్రభుత్వ చట్ట వ్యతిరేక కళాభాల పాల్పడిన కఠిన చర్యలు తప్పవన్నారు.

# స్వర్గస్తురాలైన మాజీ సర్పంచ్ ఆడే దేవుకిబాయి



**నెరడిగొండ మార్చి27(జనంసాక్షి)** మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఆడే మురళి క్రిష్ణ నాయక్ పీఏసీఎస్ డైరెక్టర్ వారి అమ్మ మాజీ సర్పంచ్ ఆడే దేవికిబాయి వయస్సు పైబడిన బుధవారం రోజున అస్వస్థతకు గురై గుండెపోటుతో మృతి చెందారు.ఆమె అంత్యక్రియలు స్వగ్రామమైన వెంకటాపూర్ గ్రామంలో చాలా మంది ప్రజలు నాయకులు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.దేవుకి బాయి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండు దఫాలుగా సర్పంచ్ పదవి బాధ్యతలు చేపట్టి గ్రామ పంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉండి వారు చేసిన సేవలు చిరస్మరణీయం,ఆమె మరణం గ్రామ పంచాయతీ ప్రజలకుపేర్కొన్నారు.

# నకిలీ విత్తనాలు పురుగుమందులు ఎరువుల లభ్యతపై డీలర్లకు సూచనఏడిఏ రాజేశం

**చెన్నూర్, మార్చి, 27 (జనం సాక్షి)**బీ కిష్టంపేట రైతు వేదికలో ఇంచార్జ్ రాజేశం మందుల షాపు విత్తన షాపు యజమానులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే సీజన్ కి సంబం ధించి విత్తనాలు మరియు ఎరువులు పురుగుమందులు ఎరువుల లభ్యత పై అవగాహన కల్పిస్తూ నకిలీ విత్తనాలు మందులు విక్రయి ంచరాదని ఎవరైనా డీలర్లు కల్తీ మందులు విత్తనాల అమ్మినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అన్ని రకాల రిజిస్టర్లు మందుల షాపులో రిజిస్టర్ మెయింటెనెన్స్ చేయాలని రైతులకు ప్రతిదాని బిల్లులు ఇవ్వాలని సకాలంలో రైతులకు విత్తనాలు మందులు అందుబాటులో ఉంచాలని కచ్చితంగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ఏవో మార్క్ రాజశేఖర్ డీలర్లు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు



**పాలకుర్తి, మార్చి 27 (జనంసాక్షి)** జనగామ జిల్లా పాలకుర్తి మ ండలం ముత్తారం గ్రామ సమీపంలో గల వాగు నుండి దర్దేపల్లి మీదుగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3 ఇసుక ట్రాక్టర్లను బుధవారం పోలీస్ లు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 3 ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి, ట్రాక్టర్ డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యాకన్న శ్రీనివాస్, పాల్గొన్నారు

## ట్రాఫిక్ హెూంగార్డు రవిని అభినందించిన ఏసిపి




**వరంగల్ ఈస్ట్, మార్చి 27 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని హంటర్ రోడ్ మినీ రైల్వే బ్రిడ్జి వద్ద బుధవారం మధ్యాహ్నం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఓ వ్యక్తిని కాపాడినందుకు గాను వరంగల్ ట్రాఫిక్ హెూంగార్డు రవిని వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ తో పాటు ఇన్స్పెక్టర్ శ్రీధర్ అభినందించారు. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆత్మహత్యాయత్నం కోసం రైల్ పట్టాల మీదికి వచ్చిన వ్యక్తిని ట్రాఫిక్ హెూంగార్డు రవి సాహసోపేతంగా కాపాడటం గొప్ప విషయమని ఏసిపి సత్యనారాయణ పేర్కొన్నారు. పోలీసులు విధి నిర్వహణలోనే కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడడం లో కూడా ముందుంటారని తెలిపారు.

## బాధిత రైతులకు న్యాయం జరిగేదాకా పోరాడుతాం

### ఎండిన పంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్సీ మధుసూదనా చారి



**రేగొండ,మార్చ్27(జనం సాక్షి)** పంట ఎండిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ తొలి సభాపతి ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి అన్నారు. రేగొండ మండలం చెంచుపల్లి గ్రామంలో ఎండిన వరి పొలాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి అమానుషంగా ఉందన్నారు. రైతులు పెట్టిన పెట్టుబడి రావాల్సిన ఆదాయం రెండింటికి నష్టపోవాల్సిన దుస్థితి గడచిన పదేళ్లలో ఎన్నడూ లేదని, కనీసం పంట ఎంత మోతాదులో నష్టపోయిందన్న రికార్డులు కూడా ప్రభుత్వం దృష్టిలో లేవని ఆయన ఎద్దేవా చేశారు.తాను స్వయంగా పంట నష్టం పై జిల్లా అధికారులను వివరణ కోరగా ఎకరం పంట కూడా నష్టపోయినట్లు వారి దృష్టికి రాలేదని తెలిపారని,వారి మాటలపై నమ్మకం లేక ఈరోజు ఆయన పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టగా రేగొండ మండలంలో ఒక్క చెంచుపల్లి గ్రామంలోనే దాదాపు 150 ఎకరాలు నీరు లేక ఎండిపోయినట్లు గుర్తించినట్లు చెప్పుకొచ్చారు. రైతుల కళ్ళల్లో నెత్తిన చుక్క లేదని బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకునేదాకా పోరాడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లెంకల రాజిరెడ్డి,ఈర్ల సదానందం చింతల అనిల్, గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీసోమేశ్వరుడి హుండీ ఆదాయం రూ.19,25,293



**పాలకుర్తి, మార్చి 27 (జనంసాక్షి)** శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండీ ఆదా యం రూ. 19,25,293 వచ్చినట్లు ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. 2023 డిసెంబర్ 29 నుంచి 2024 మార్చ్ 27 వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకల 90 రోజుల ఆదాయాన్ని బుధవారం ఆలయం కళ్యాణ మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్పెక్టర్ బి సుమతి పర్యవేక్ష ణలో లెక్కించారు. 11 గ్రాముల మిశ్రమ బంగారం,1 కేజీ62 గ్రాముల మిశ్రమ వెండి, అమెరికా కరెన్సీ నోట్లు 15 (66డాలర్లు) ఆస్ట్రేలియన్ 5 డాలర్లు, యూరోపియన్ 5 పౌండ్ వచ్చిన్నట్లు ఈఓ తెలిపారు. హుండీ లెక్కింపులో అర్చకులు సిబ్బంది,మహబూబాద్ చెందిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సేవా ట్రస్ట్ సభ్యు లు పాల్గొన్నారు.

# విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలి

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేసి, బాధితులకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం జిల్లా పరిధిలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో ఎస్పీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా పోలీస్‌స్టేషన్లలో నమోదైన గ్రేవ్ కేసులను పరిశీలించారు. ఆయా కేసులకు సంబంధించి అధికారులు సేకరిస్తున్న అధారాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. పాత నేరస్తులు, సమస్యాత్మక వ్యక్తులు, రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మద్యం, నగదు అక్రమ రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్‌పోస్టులలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. సరిహద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులతో సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ఎవరైనా సరైన ఆధారాలు లేకుండా రూ. 50 వేలకు మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే, ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. దొంగతనం కేసుల విచారణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నేరస్తులను పట్టుకోవాలని, సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డిఎస్పీలు ఏ. సంపత్ రావు, జి. రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిసిఆర్బి, ఎస్బి ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, వసంత్ కుమార్, భూపాలపల్లి, కాటారం చిట్యాల, మహాదేవ్ పూర్, సిఐలు నరేష్ కుమార్, నాగార్జున రావు, మల్లేష్ , రాజేశ్వర్ రావు, జిల్లా పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.


# శ్రీ నాగులమ్మ తల్లికి ప్రత్యేక అభిషేకాలు



**మంగపేట మార్చి 27(జనంసాక్షి)**శ్రీ నాగులమ్మ మినీ జాతరను(సుంకు పండగ) రెండవ రోజు పురస్కరించుకొని నాగులమ్మ తల్లికి ప్రత్యేక అభిషేకాలను బుధవారం ఉదయం శ్రీ నాగులమ్మ మూల విరాట్ కు బాడిశ రామకృష్ణ స్వామీజీ పూజలు నిర్వహించి,వివిధదళాల తో,పుష్పాలతో, పసుపు,కుంకుమ ,తేనె ,గోదావరి పవిత్ర జలాలతో అభిషేకాలు నిర్వహించారు .అనం తరం ఆలయ ప్రాంగణం లో ఉన్న సమ్మక్క-సారక్క ,పగిడిద్దరాజు, ఘడికవ రారాజు,ఎర్రమ్మ,కంఖ నాగుల గద్దెల వద్ద పూజారులు ,వడ్డెలు డోలు వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం శ్రీ నాగులమ్మ అమ్మవారికి సంబంధించిన ఏల్పుల జెండాలను అలం కరించి,ధూపాన్ని వేసి,జలకం పూజారి మడకం లక్ష్మయ్య జలకం జల్లుతూ పూజలు నిర్వహించారు.అనంతరం ఏల్పుల జెండాలను అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి గద్దె వద్ద వడ్డె లు ,ఆర్తిబిడ్డల సారకలు(డోళ్లు) తో ఆడించారు. అంతకు ముందు రోజు రాత్రి 3 గంటల సమయం లో(తెల్లవారితే బుధవారం) మండే మెలుగు కార్యక్రమాన్ని పూజారులు వడ్డెలు నిర్వహించారు.పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ ఆధ్వర్యంలో నిర్వహించగా,పూజారులు ,వడ్డెలు బాడిశ నాగరమేష ్,మడకం లక్ష్మయ్య,సోడి సత్యం ,మూయబోయిన శివ, కుర్సం పుల్లయ్య,ఈసం సమ్మక్క,కోర్స శ్రీకాంత్,చౌలం భవానీ,కట్టం సమ్మక్క తుర్స చిన్నాబ్బాయి,సోడి శ్రీను,ఇర్ప రామకృష్ణ,కొమరం ధనలక్ష్మి, కొమరం పాపరావు,ఆదివాసీ కుల పెద్దలు కుర్సం విష్ణు మూర్తి, మడకం రాజేశ్వర్ రావు,కోర్స ముసలయ్య,కారం సాంబయ్య,మడకం రమేష్,కుర్సం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలలో పోషకాహార లోపాలను అధిగమించేలా పటిష్టమైన చర్యలు

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 27, (జనంసాక్షి) :**జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లల సంరక్షణలో భాగంగా పోషకాహార లోపాలను అధిగమించేలా అధికారులు, సిబ్బంది సమన్వ యంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా సంక్షేమశాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, సి.డి.పి.ఓ.లు, సమన్వయకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికల సంక్షేమం, సంరక్షణ కొరకు కృషి చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాల పరిధిలో న్యూట్రీ గార్డెన్లను ఏర్పాటు చేసి పిల్లలలో పోషకాహార లోపాలను అధిగమించేలా బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సలహాలతో ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల బరువు, ఎత్తు, కొలతలు, ఎదుగుదల, మానసిక స్థితిగతులను ఎల్లప్పుడూ పర్యవేక్షించాలని, మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, ఆరోగ్య పరిస్థితులను పరిశీలించాలని తెలిపారు. ఈ క్రమంలో అంగన్వాడీ సిబ్బందికి న్యూట్రీ గార్డెన్ ఏర్పాటు ద్వారా నాణ్యమైన కూరగాయల పెంపకంలో పాటించవలసిన మెళకువలపై కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వివరించాలని, న్యూట్రీ గార్డెన్ పెంపకంపై ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి కె.చిన్నయ్య, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, సమన్వయకర్త డా? కోట శివకృష్ణ, సి.డి.పి.ఓ.లు, సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి సమస్య లేకుండా చూడాలి జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్

**చెన్నూరు, మార్చి, 27 (జనంసాక్షి)**పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో గ్రామీణ నీటి శాఖ ఈఈ వెంకటేశ్వర్లు రీజినల్ పంచాయితీ అధికారిని ధర్మరాణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా చూడాలని అదనపు కలెక్టర్ రాహుల్ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐదు మండలాల మిషన్ భగీరథ డి ఈ లు మండల పరిషత్ అభివృద్ధి అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ గ్రామాలలో నీటి సరఫరా చేసే పైపులైను లీకేజీ లేకుండా మరమ్మత్తులు చేయాలని మారుమూల ప్రాంతాలైన అనుగుణంగా ప్రభుత్వం అందించే ,పత్రికలు మొదలగు స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకొని సన్నద్ధం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.